నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 08 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

అంతర్రాష్ట్ర మోటార్ సైకిళ్ల

# దొంగలు అరెస్టు

రూ.30 లక్షలు విలువచేసే సొత్తు స్వాధీనం

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి



2లో..

నుడా కార్యాలయ

# రోడ్డు అధ్వాన్నం



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు ఆటోనగర్ వద్ద ఉన్న నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. గత ప్రభుత్వంలో రూ.6 కోట్లతో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాన్ని 2023 డిసెంబర్ 29న ప్రారంభించారు. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ రోడ్డు అధ్వానంగానే ఉంది. దీనిపై ఎవరు దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. రూ.6 కోట్లతో హంగామాగా నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాన్ని నిర్మించిన అధికారులు.. ఒక కిలోమీటర్‌లోపు ఉన్న రోడ్డును మాత్రం నిర్మించకుండా వదిలేయడం గమనార్హం. ఈ కార్యాలయానికి వెళ్లాలంటే.. ఈ రోడ్డు మార్గాన అవస్థలు పడుతూ వెళ్లాల్సిన పరిస్థితి. ఈ కార్యాలయానికి సమీపంలో ఆటోనగర్ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయానికి వచ్చేసరికి రోడ్డు సౌకర్యం లేకపోవడం విశేషం. ఈ కారణంగా వాహనదారులు, కార్యాలయానికి వచ్చేవాళ్లు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ మార్గమంతా గులకరాళ్ళతో దుర్భరంగా ఉంది. ఇకనైనా అధికారులు కిలోమీటర్‌లోపు ఉన్న ఈ రోడ్డును వేస్తే.. కార్యాలయానికి వచ్చేవారికి సౌకర్యంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు.

ఆత్మకూరులో అనూహ్య

# అభివృద్ధి సాధిస్తా !



**9న అభివృద్ధి పనులకు శ్రీకారం - పదేళ్ళుగా పడకేసిన ప్రగతి : మంత్రి 'ఆనం'**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ఆత్మకూరు నియోజకవర్గాన్ని అనూహ్యంగా గతంలో తాను సాధించిన దానికన్నా మరింతగా అభివృద్ధి సాధిస్తానని, ప్రప్రథమంగా ఈనెల 9వ తేదీన అభివృద్ధి కార్యక్రమాలకు తనతోపాటు మరో నలుగురు మంత్రులతో శ్రీకారం చుడుతున్నామని, గత పదేళ్లుగా ఆత్మకూరులో ప్రభుత్వాల నిర్లక్ష్యం, నాయకుల అవగాహన లేమితో ప్రగతి పడకేసిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రి రామనారాయణరెడ్డి ఈనెల 9వ తేదీన మంత్రుల కార్యక్రమాలు, ఇతర అభివృద్ధి అంశాల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ.. ఆత్మకూరు అభివృద్ధి కోసం తాను వేలాది కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు సాధించామని, వైద్యశాలలు, సాధారణ, సాంకేతిక విద్యాసంస్థలు, వంతెనలు, రోడ్లు, భవనాలు తదితరాలను సాధించామన్నారు. అయితే గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక పనులు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. వాటిని పూర్తి చేయించడం, మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు సాధించడం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సంకల్పంగా -మిగతా 3లో



బుచ్చి పట్టణాభివృద్ధిలో..

# భాగస్వాములు కండి



- రూ.2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మార్కెట్ సముదాయానికి శంకుస్థాపన
- బుచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

5లో

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**సీడబ్ల్యూసీ సభ్యులు కొప్పుల రాజు**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్యాంగ పరిరక్షణ సదస్సు సీడబ్ల్యూసీ శాశ్వత సభ్యుడు కొప్పుల రాజు (రిటైర్డ్ ఐఏఎస్) ఆధ్వర్యంలో జై భీమ్.. జై బాపు.. జై సంవిధాన్ కార్యక్రమం స్థానిక ఇందిరాభవన్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కొప్పులరాజు మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిని సమైక్యంగా ఉంచిన ఘనత రాజ్యాంగందేనని, అటువంటి రాజ్యాంగాన్ని ప్రసాదించిన రాజ్యాంగ నిర్మాతలను -మిగతా 2లో

పీఎం-జన్‌మన్ పథకం కింద చేపట్టిన

# అంగన్‌వాడీ భవనాలు పూర్తయ్యాయా ?



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రధాన మంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం -జన్ మన్) కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2500 అంగన్వాడీ కేంద్రాలను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందా..? అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం లోక్‌సభలో ఈ విషయమై ఆయన పలు అంశాలపై ఆరా తీశారు. పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాలవారీగా -మిగతా 2లో

# పసి పిల్లలతో ఫ్యాక్టరీ పనులా..!

## ఆగ్రహించిన న్యాయమూర్తి వాణి




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మైనర్ బాల బాలికలను రొయ్యల గుంటల దగ్గర.. ఇటుకరాయి బట్టీల దగ్గర యజమానులు వెట్టి చాకిరీకి కుదుర్చుకొంటే, అటువంటి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వాణి హెచ్చరించారు. రాష్ట్ర హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.వాణి శుక్రవారం నెల్లూరు రూరల్ కోడూరుపాడు గ్రామంలో ఇటుక బట్టీలు, రొయ్యల ఫ్యాక్టరీలలో పని చేస్తున్న కుటుంబాలను పరిశీలించి ఆరా తీశారు. యాజమాన్యాలు పేదరికంలో ఉన్న కుటుంబాల పిల్లల చేత ఎలాంటి పనులు చేయించకూడదని హెచ్చరించారు. అలా చేస్తే వారికి న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చదువుకునే వయసులో పిల్లలను పనులలో పెట్టుకోకూడదని, అది చట్టరీత్య నేరమని తెలిపారు. అలాగే పేదరికం వల్ల చదువుకు దూరంగా ఉన్న పిల్లలను తాము అధికారులతో మాట్లాడి.. వారిని వసతి గృహాలలో ఉంచి విద్యను అందిస్తామని, ఈ అవకాశాన్ని వారి పెద్దలు ఉపయోగించుకోవాలని సూచించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు ఇలాంటి బాల కార్మికులను గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తే.. వారికి ఉచిత విద్యను ఏర్పాటు చేయగలమని న్యాయమూర్తి పేర్కొన్నారు. రొయ్యల గుంటలలో ఇటుక పరిశ్రమలలో కూలీలకు యాజమాన్యం ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా చర్య తీసుకుంటామని న్యాయమూర్తి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు టోల్‌ఫ్రీ నెంబర్ 15100 ఫోన్ చేసి లోకదాలత్ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చని న్యాయమూర్తి వాణి సూచించారు.

కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి సురేష్, లేబర్ ఆఫీసర్లు రామారావు, హరిబాబు, ఏఎస్ఐ సతీష్‌బాబు, సమత, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

*(మొదటి పేజీ తరువాయి)*

అగౌరవంగా తూలనాడుతూ, హేళనగా.. పార్లమెంట్‌లో మాట్లాడడం బీజేపీ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రాజ్యాంగంలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలోని అన్ని వర్గాలపై ఉందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు, దాని గొప్పతనాన్ని గ్రామ మండలస్థాయికి తీసుకువెళ్లేందుకు రాహుల్‌గాంధీ ఈ ఏడాదిపాటు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు సొంటి నాగరాజు మాట్లాడుతూ.. దేశ సంపద అంతా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైందన్నారు. పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం.. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ పదేళ్ల ఎన్డీఏ పాలనలో ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారని రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షుడు మస్తాన్ వలి అన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుండి కలిగే ప్రస్తుత ముప్పుపై ప్రజలందరికీ అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ఢిల్లీలో రాహుల్ గాంధీ చేతుల మీదుగా జనవరి 26 ప్రారంభించబడిందని, 2026 జనవరి 26 వరకు జై భీమ్.. జై బాపు.. జై సంవిధాన్ కార్యక్రమం జిల్లా, మండల గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఈ సంవత్సరం పొడుగునా నిర్వహించబడతాయని ఆయన తెలియజేశారు. విద్యార్థులు, యువకులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించారని వారికి ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.



కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఉడతా వెంకట్రావు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జిల్లా ఇంచార్జ్ గోపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నరసింహ, నెల్లూరు సిటీ ఇంచార్జ్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఫయాజ్, శ్రీనివాసులురెడ్డి, అనిల్‌రెడ్డి, కళ్యాణ్, గౌస్ మొయిద్దీన్, డాక్టర్ యశోదర, హుస్సేన్, బాషా, మోహన్ రెడ్డి, లీగల్ సెల్ సుధీర్, మీడియా ఇంచార్జి సంజయ్, మల్లికా ర్జున్ రెడ్డి, ఇర్ఫాన్, ఓబీసీ జిల్లా చైర్మన్ నరేష్, జిల్లా మైనార్టీ చైర్మన్ రెహమాన్, అల్లావుద్దీన్, ఎన్ఎస్‌యుఐ రాజా, సేవాదళ్ సుజాత, నసీమా, భాను, రిజ్వానా, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగల అరెస్టు

### రూ.30 లక్షలు విలువచేసే సొత్తు స్వాధీనం : జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి






**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్లను దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతున్న అంతర్ రాష్ట్ర దొంగలను నెల్లూరు సీసీఎస్ సీఐలు, కొడవలూరు సీఐలు ఒక ప్రత్యేక బృందంగా ఏర్పడి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 30 లక్షల రూపాయలు విలువ చేసే 56 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. శుక్రవారం ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. అల్లూరు మండలం సౌత్ ఆములూరు చెందిన శివ, చౌటపాలెంకు చెందిన కామంచి నాని, శ్రీరామ్ రవి దుర్గ, నల్లగుండ్ల హొసన్నలను పద్మనాభం సత్రం వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎవరైనా అనుమాన స్పదంగా తిరుగుతుంటే.. తక్షణం సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ఫలితంగా వారిని అదుపులో తీసుకొని విచారించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. 51 కేసుల్లో ఈ మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని, ఈ సందర్భంగా సీసీఎస్ సీఐలు సిహెచ్ సీతారామయ్య, అశోక్ కుమార్, కొడవలూరు సీఐ సురేంద్రబాబు, ఎస్సైలు, సీసీఎస్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి వారికి నగదు రివార్డులను అందజేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య, డీఎస్పీలు సింధు ప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా

## వినూత్న ఆలోచనకు శ్రీకారం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని ప్రచారం చేస్తున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రజల ఆలోచనలో మార్పు తీసుకువచ్చేందుకు కమిషనర్ సూర్యతేజ వినూత్న ఆలోచనకి శిఖరం చుట్టారు. స్థానిక 48వ డివిజన్ విరాట్ నగర్, వీబీఎస్. కళ్యాణ మండపం సమీపంలో, 54వ డివిజన్ వెంకటేశ్వరపురం, అలాగే కరెంటు ఆఫీసు సెంటర్ వివిధ ప్రాంతాలలో బహిరంగ ప్రదేశంలో వ్యర్థాలు వేయవద్దని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ, స్థానికులు పెడచెవిన పెట్టారని తెలిపారు. స్థానిక ప్రజల ఆలోచనల్లో మార్పు తీసుకురావాలని నిర్ణయించి, వ్యర్థాలు వేస్తున్న ఆ ప్రదేశాన్ని పారిశుధ్య కార్మికుల ద్వారా శుక్రవారం నీళ్లతో శుభ్రం చేసి, రంగు రంగుల ముగ్గులతో, పూల కుండీలు అమర్చి సుందరంగా తీర్చిదిద్దారు. దానితో ఆ ప్రాంతంలో వ్యర్థాలు వేయాలన్న ఆలోచన ప్రజల మనసులో నుంచి తొలగిపోయిందని కమిషనర్ ప్రకటించారు. నగర ప్రజలంతా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించి స్వచ్ఛ నెల్లూరు సాకారానికి తోడ్పడాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## పాఠశాలను విలీనం చేయద్దు

### కాకర్లపాడు విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన, వినతి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** తమ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జమ్మవరం గ్రామంలోని పాఠశాలలో విలీనం చేయవద్దంటూ ఏఎస్ పేట మండలం కాకర్లపాడు గ్రామంలోని పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు శుక్రవారం కాకర్లపాడు గ్రామ పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల వద్ద నిరసన చేపట్టి మండల కేంద్రమైన ఏఎస్పేటలోని ఎంఈఓ కార్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల గ్రామంలోని పాఠశాలను విలీనం చేసేందుకు అధికారులు సిద్ధం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో గత సుమారు 60 సంవత్సరాల నుండి పాఠశాల ఉందని, ఇక్కడ చదువుకుని ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని తెలియజేశారు. గ్రామంలోని పాఠశాలను వేరే ప్రాంతానికి మార్చవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డల భవిష్యత్తు కోసం పాఠశాలను కాకర్లపాడు గ్రామంలోనే ఉంచాలని కోరారు. తమకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న పాఠశాలను ఇక్కడే ఉంచాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

## పీఎం-జన్‌మన్ పథకం కింద చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు పూర్తయ్యాయా..?

*(మొదటి పేజీ తరువాయి)*

అంగన్‌వాడీల ప్రస్తుత స్థితి వివరించాలని కోరారు. వీటి నిర్మాణానికి అధిక సమయం, ఖర్చు పెరగడానికి గల కారణాలు వివరించాలన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ.. దేశంలోని 18 రాష్ట్రాలు, ఒక యూటీలో నివసిస్తున్న 75 గిరిజన తెగల (పీవీటీజీస్) సంక్షేమాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని పీఎం-జన్‌మన్ మిషన్‌ను రూపొందించిందన్నారు. ఈ మిషన్ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖతో సహా 9 మంత్రిత్వ శాఖలకు సంబంధించిన 11 క్లిష్టమైన అంశాలపై దృష్టి సారిస్తుందన్నారు. 2023-24, 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో 2500 అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసిందని వివరించారు. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రాన్ని రూ.12 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం, ప్రాజెక్టుల అమలులో ఎటువంటి జాప్యాలు, అదనపు వ్యయాలు లేవని స్పష్టం చేశారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- 7 నెలల వ్యవధిలో కొడవలూరు మండల అభివృద్ధికి 6.50 కోట్లు వెచ్చించాం
- షాదీమంజిల్ ఆధునీకరణకు 10 లక్షలు మంజూరు
- వీధి లైట్లకు కూడా నోచుకోని గ్రామాలు అభివృద్ధి బాట పడుతున్నాయి
- అధికారులు నాయకుల మధ్య సమన్వయం అవసరం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో పల్లెలు ప్రగతి బాట పడుతున్నాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి కొడవలూరు మండల కేంద్రానికి విచ్చేసిన ఆమెకు టీడీపీ కూటమి నాయకులు బ్రహ్మరథం పట్టారు. అడుగడునా హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. రోడ్డు ప్రారంభోత్సవ అనంతరం ఆమె షాదీమంజిల్ సందర్శించారు. షాదీ మంజిల్ ఆధునీకరణ పనులకై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో రూ.10 లక్షలు సీఎస్ఆర్ నిధులు మంజూరు చేశారు. కొడవలూరు మండల వ్యవసాయ శాఖ కార్యాలయ మరమ్మత్తుల కోసం రూ.5 లక్షల కేటాయించారు. స్థానిక ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వసతుల లేమిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ నిధుల ద్వారా హాస్పిటల్‌లో టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. అనంతరం ఆమె ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో జరిగిన అరకొర పనులు కూడా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. రోడ్లు, డ్రైన్లు లాంటి అభివృద్ధి పనులు స్థానిక నాయకులే నాణ్యతా ప్రమాణాలు పాటించి పూర్తి చేయాలని కోరారు. మార్చిలో ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్నారు. గతంలో తట్టెడు మట్టి కూడా వేయలేని పరిస్థితిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ మంత్రి అయ్యాక.. కొత్త రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఒక్క కొడవలూరు మండలంలోనే గత 7 నెలలలో 6 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులు చేశామన్నారు. మరో రూ.కోటి మిగులు నిధులున్నాయన్నారు. అట్టడుగు వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే న్యాయం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు గ్రామీణ సమస్యలపై దృష్టి సారించాలని అధికారులతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడంలో చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారావు, తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జీవన్ శేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మండల పార్టీ ఇంచార్జి ముంగమూరు శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జిలానీబాషా, పంది శ్రీనివాసులు, వెంకీ, నాయబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో అనూహ్య అభివృద్ధి సాధిస్తా

(మొదటి పేజీ తరువాయి)



ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నాన న్నారు. ఈనెల 9వ తేదీన తనతోపాటు రాష్ట్ర మంత్రులు ఫారూక్, సవిత, బీసీ జనార్ధన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి, టిడ్కో చైర్మెన్ అజయ్‌కుమార్, నుడా చైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ అబ్దుల్ అజీజ్‌లు ఆత్మకూరుకు విచ్చేయను న్నారన్నారు. ప్రతి టిడ్కో గృహాల్లో ఒక రామాలయం నిర్మించాలన్న తన ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆమోదించారని, ప్రప్రథమంగా 9వ తేదీ ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామన్నారు. నూతనంగా మంజూరు చేయించిన బీసీ బాలికల గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. శిధిలమైన పంచాయతీరాజ్ అతిధి గృహం స్థానంలో 1.7కోట్ల రూపాయలతో అతిధి గృహ నిర్మాణానికి శంకుస్థాపన గావిస్తామన్నారు. గతంలో తాను మంజూరు చేయించిన ఆర్‌అండ్‌బి అతిధి గృహం పనులు 12 సంవత్సరాలుగా నిలిచిపోయి ఉండగా, తాను పరిశీలించి నిధులు మంజూరు చేయించి పనులు పూర్తిచేయించానని, ఈ అతిధి గృహాన్ని 9న ప్రారంభిస్తామని ఆనం పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం లక్ష్యంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలో గుంతలమయమైన రోడ్ల మరమ్మత్తులకు 30 కోట్ల రూపాయలు మంజూరు చేయించానన్నారు. త్వరలో ఆత్మకూరులో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూడా ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఈనెల 9వ తేదీన మంత్రుల కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు నియోజకవర్గంలో జల జీవన్‌మిషన్ నిధులు 525 కోట్ల రూపాయలతో అన్ని గ్రామాల్లో అన్ని ఇళ్ళకు కొళాయి కనెక్షన్ ఇవ్వనున్నామన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో అందరికీ సమృద్ధిగా తాగునీరందించేలా నిధులు మంజూరు చేయించానని, త్వరలో పనులకు శ్రీకారం చుడతామని ఆనం వెల్లడించారు. ఈ సందర్భంగా 21 మందికి ఆరోగ్య మెరుగు కోసం 19.42 లక్షల రూపాయల సీఎం సహాయ నిధుల చెక్కులను మంత్రి రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈలు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డీడీ, మున్సిపల్ కమీషనర్ జి.గంగాప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మెన్ సర్దార్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, సోమశిల ప్రాజెక్ట్‌కమిటీ చైర్మెన్ వేలూరు కేశవ చౌదరి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి, జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరి నాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, గంధళ్ల వేణు, దగ్గుమాటి శవ కోటారెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, పొడమేకల పెంచలయ్య యాదవ్, షేక్ మహబూబ్‌బాషా, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, జిల్లా తెలుగు మహిళ అధికార ప్రతినిధి కొప్పోలు రమణమ్మ, మండల తెలుగు యువత అధ్యక్షుడు తలచీరు బాబు నాయుడు, తెలుగుదేశం నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, షేక్ రేష్మా, హయత్‌బాషా, రబ్బాని, కొప్పోలు చిన్నపురెడ్డి, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, షేక్ ఖాజావలి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, తహసిల్దార్ సుధీర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మైత్రి పెర్టినెస్ట్ హాస్పిటల్ ప్రారంభం





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని మినీబైపాస్ రోడ్డు అన్నమయ్య సర్కిల్స్ సమీపంలో మైత్రి ఫెర్టినెస్ట్ అడ్వాన్సుడ్ లాప్రోస్కోపిక్ సెంటర్‌ను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. మైత్రి పెర్టినెస్ట్ సంతాన సాఫల్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందివ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మైత్రి పెర్టినెస్ట్ హాస్పిటల్ అండ్ అడ్వాన్సుడ్ లాప్రోస్కోపిక్ సెంటర్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.

### మంత్రి లోకేష్ సారధ్యంలో

# ప్రభుత్వ విద్యకు పూర్వవైభవం

- డ్రాపౌట్స్ నివారించండి
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల కేటాయింపు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యా విధానం గందరగోళానికి గురైందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అనాలోచితంగా తీసుకువచ్చిన 117 జీవో ఉపసంహరణపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసంలో విద్యాశాఖ అధికారులతో విద్యా ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలను ప్రతిపాదనలపై చర్చించారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసిన 3, 4, 5 తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలలకు వెనక్కి తీసుకొచ్చే విషయమై విద్యాశాఖ అధికారుల అభిప్రాయం కోరారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6-8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30, అంతకంటే తక్కువగా ఉంటే సమీపంలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసి, దాన్ని ప్రాథమిక పాఠశాలగా మార్చాలని ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు సూచించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త విధానంలో ఐదు రకాల పాఠశాలలు శాటిలైట్ ఫౌండేషనల్ స్కూల్, బేసిక్ ప్రైమరీ స్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్‌ల విధి విధానాల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డితోపాటు కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరు పేటకు సంబంధించిన మండల విద్యా శాఖాధికారులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కొత్తూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మెయింటినెన్స్ పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొత్తూరు, అంబా పురం, పోలీస్ కాలనీలో కలుగుతున్న ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులందరూ సహకరించాలని ఆయన కోరారు.

# శానిటేషన్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన, శిక్షణ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం, తమినపట్నం గ్రామపంచాయతీల్లోని గ్రామస్తులు, మహిళలతోపాటు ప్రజాప్రతినిధులు, మత్స్యకారుల సంఘం నాయకులు గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు, గ్రామ పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామ పారిశుద్ధ్య కమిటీ ద్వారా అవగాహన కల్పించేందుకు అదానీ ఫౌండేషన్ పారిశుధ్య నిర్వహణ అవగాహన, శిక్షణకార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించింది. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పోలేరమ్మతల్లి మహిళా బృందం భాగస్వామ్యంతో అదానీ ఫౌండేషన్ పైన పేర్కొన్న గ్రామాల్లో ఈ ప్రచారాన్ని అమలు చేస్తుందని ఫౌండేషన్ తెలిపింది సాయినాథ్, ప్రొఫెషనల్ శానిటేషన్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామస్తులు, స్థానిక అనుభవజ్ఞులతో కూడిన శానిటేషన్ మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా విలేజ్ శానిటేషన్ మేనేజ్‌మెంట్, శానిటేషన్ నిర్వహణ ప్రయోజనాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. 100 మంది హాజరు కావడం జరిగింది. టి.అరుణ్, డా. సి.హెచ్ రమేష్ బాబు, అదానీ ఫౌండేషన్ సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారం అందించారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈవో వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, మధురానగర్, అదాల్‌నగర్ శ్రీనివాసులు, తమినపట్నం గ్రామ సర్పంచ్ ఎన్.సుబ్రమణ్యం, కృష్ణపట్నం గ్రామపంచాయతీ సర్పంచ్‌లు కార్యక్రమంలో తన వంతు పాత్ర పోషించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలియజేశారు. అదానీ ఫౌండేషన్ సీనియర్పీఓ రమేష్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని దాసరిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయాలని శుక్రవారం పీఎంసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవో షేక్ మస్తాన్వలికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం 60మంది విద్యార్థుల కంటే ఎక్కువ ఉన్న పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేస్తుందన్నారు. ప్రస్తుతం తమ పాఠశాలలో 51మంది మాత్రమే ఉన్నారన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉండేలా చూడడంతోపాటు మౌలిక వసతులు తామే సమకూర్చుకొంటామన్నారు. అందులో భాగంగా తీర్మానం సైతం చేశామన్నారు. 9, 10వ తరగతుల కోసం విద్యార్థులు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న దుత్తలూరు. ఉదయగిరికి వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో చాలా మంది మధ్యలోనే విద్యకు దూరమవుతున్నామన్నారు. స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్, గ్రామపెద్దలు జాఫర్ మోహిద్దీన్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా చెంగారెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అనుబంధ విభాగాలకు సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా అధ్యక్షు డిగా చెంగారెడ్డి నియామకమయ్యారు. పంటపాలెం గ్రామానికి చెందిన ఆయనకు పార్టీ అధిష్టానం కీలకమైన బాధ్యతలు అప్పజెప్పింది. ఈ మేరకు కేంద్ర కార్యాల యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని శుక్రవారం పార్టీ కార్యా లయం తెలిపింది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు సహకారంతో ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్య క్షుడిగా నియామకం కావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## 34 శాతానికి రిజర్వేషన్లు పెంచడంపై హర్షం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 24నుంచి 34 శాతానికి రిజర్వేషన్లు పెంచుతూ క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచల బాబుయాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి రాష్ట్రంలో సుమారు 17వేల మంది బడుగు, బలహీనవర్గాలకు స్థానిక సంస్థల్లో రాజ్యాంగబద్ధంగా రావాల్సిన పదవులు రాకుండా మోసం చేశారన్నారు. యువగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకొన్నారన్నారు. అలాగే దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్ర బాబు, ఉదయగిరి కన్వీనర్ బయ్యన్న సీతారామపురం మండల టీడీపీ కన్వీనర్ కప్పా ప్రభాకరరాజులు రిజర్వేషన్ల శాతాన్ని పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ అంటే బీసీలని, బీసీలంటే టీడీపీ అని పేర్కొన్నారు.

## రాయితీ రుణాల దరఖాస్తు గడువుపెంపు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఎంపీప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని దరఖాస్తు గడువును ఫిబ్రవరి 12 వరకు పొడగించినట్లు మండల అభివృద్ధి అధికారి అప్పాజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఈనెల 12వ తేదీ వరకూ పెంచడం జరిగిందని, ఈ అవకాశాన్ని అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈనెల 12 లోపు అప్లై చేసుకోవాలన్నారు.

## నులిపురుగుల నివారణపై సమన్వయ సమావేశం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఈనెల ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా జలదంకి మండల స్థాయి అధికారుల కోఆర్డినేట్ మీటింగ్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు మాట్లాడుతూ.. జలదంకి, గట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో నమోదైన పిల్లలందరికీ నులి పురుగుల నిర్మూలనకై ఆల్బెండజోల్ అనే టాబ్లెట్ మింగించడం ద్వారా పిల్లల్లో నులిపురుగులు నిర్మూలన అవుతాయని తెలియజేశారు. దీనివల్ల పిల్లలు రక్తహీనతకు ఇతర అంటూ వ్యాధులకు గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటారని తద్వార పిల్లల విద్యకు ఆటంకం లేకుండా కొనసాగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం.బ్రహ్మయ్య, గట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ అమ్రిన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీధర్, పిహెచ్ఎన్ వెంకటమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్ పాల్గొనీ నులిపురుగుల నివారణ పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సదుపాయాన్ని బడి పిల్లలందరూ పొందాలని కోరారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం సోమేశ్వరపురం గ్రామంలో శుక్రవారం శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి విగ్రహ శిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ శిలా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. ఆలయ నిర్మాణం, ప్రతిష్ట కార్యక్రమం దాతలు బచ్చు కృష్ణ కుమార్ బచ్చు సంధ్యా దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్క ఆశయాల కోసం తమ్ముడు చేస్తున్న సేవ అద్భుతం అని అన్నారు. స్వామివారి ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, కావలి నియోజకవర్గంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది రాకుండా కాపు కాస్తానని తెలిపారు. సోమేశ్వర పురం ప్రజలు చూపుతున్న అభిమానం ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ చార్యులు, ఆలయ ఈఓ రాధాకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, బోగోలు మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ చీలకపాటి వేంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రం శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, గట్టాల సుబ్బయ్య, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నా బిడ్డను నాకు అప్పగించి న్యాయం చేయండి

- నా భర్త బ్రహ్మయ్యకు రాజకీయ నాయకుల ప్రోద్భలం
- బాధితురాలు సుమలత



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** భర్త దగ్గర నుంచి తన బిడ్డను అప్పగించి, న్యాయం చేయాలని బాధితురాలు సుమలత నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్ నందు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. బ్రహ్మయ్య అనే వ్యక్తితో హిందూ సంప్రదాయ ప్రకారం పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని, వివాహ సమయం నందు కట్న కానుకలుగా 80సవర్ల బంగారు నాగలు, 50లక్షల రూపాయల నగదు, సుమారు మూడు లక్షల విలువచేసే ఇంటి సామాన్లను ఇచ్చినట్లు తెలిపారు. వివాహం అనంతరం శెట్టిగుంట రోడ్డు లోని వెంగమాంబ సెంటర్ నందు రెండు సంవత్సరాలపాటు వైవాహిక జీవితం సంతోషకరంగా కొనసాగిందని అన్నారు. నా భర్త కుటుంబ సభ్యులైన రజిని, కుమారి, రమేష్‌లు ఒక పథకం ప్రకారం నాకు సంబంధించిన 80 సవర్ల బంగారు నగలను మాయమాటలు చెప్పి తీసుకుని వెళ్లి, నా భర్త పేరు విశాఖపట్నం బ్యాంకులో పెడతామని చెప్పి వాటి ఆచూకీ ఇప్పటివరకు తెలియజేయలేదు అన్నారు. తాను కట్నంగా తెచ్చిన 50లక్షలు వ్యాపారం చేస్తానని అందరు కలిసి ఖర్చుచేసి, నేను తెచ్చిన కట్నం చాలలేదని ఆదనపు కట్నంగా 20లక్షలు తీసుకొని రమ్మని వేధించి చిత్రహింసలు పెట్టారన్నారు. తనను తన భర్త రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ఒక పాత క్రిమినల్ కేసులో పథకం ప్రకారం ఒకటవ పట్టణ పోలీసుల ద్వారా జైలుకు పంపించారని, పది నెలలుగా తన బిడ్డను దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త దగ్గర బిడ్డకు రక్షణ ఉండదని, తన బిడ్డను తనకు అప్పగించాలని, సమగ్ర విచారణ జరిపి అదనపు కట్నం కోసం నా బిడ్డను నా నుంచి దూరం చేసిన భర్త బ్రహ్మయ్య పై కుటుంబ సభ్యులందరి పైన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా కోరారు.

# ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో మండల తెలుగు యువత ప్రచార కార్యదర్శి మారినేని రామకృష్ణ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేతృత్వంలో ఇంకుడు గుంతలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇంకుడు గుంతలు తొవ్వుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెంచుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా మరుగు నీటిని ఇంకుడు గుంతలకు మళ్లించడం ద్వారా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మురుగునీరు దుర్వాసన, దోమలు వంటివి ప్రలోభకుండా కాపాడుతుందని తద్వారా మనకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలియజేశారు. ప్రభుత్వం ఇంకుడు గుంతలకు సుమారు ఐదువేల రూపాయలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఇంకుడు గుంతలు ద్వారా ప్రతి కుటుంబానికి ఉపాధి అందడమే కాకుండా ఇంటి నీటిని ఒడిసిపెట్టి తద్వారా భూగర్భ జలాలని పెంచుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. మంజూరైనటువంటి ప్రతి లబ్ధిదారులు ఇంకుడు గుంతలు సద్వినియోగం చేసుకొని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లంపాటి కొండప నాయుడు తెదేపా గ్రామ ఎస్టీ సెల్ నాయకులు అల్లూరి మాల్యాద్రి, మాలకొండయ్య, శీను, వరలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బుచ్చి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కండి

- 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మార్కెట్ సముదాయానికి శంఖుస్థాపన
- బుచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాళెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డి పాళెం అభివృద్ధి కాంక్షిస్తూ తనతో కలిసి నడిచిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుచ్చి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కెట్ సముదాయ నిర్మాణ పనులకు ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా స్తంభించిన బుచ్చి అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టేందుకు స్థానిక కౌన్సిలర్లు నాయకులు తనతో సహకరించాలని కోరారు. మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం ద్వారా 60కి పైగా కుటుంబాలకు ఉపాధి దొరకడమే కాకుండా బుచ్చి నగర పంచాయతికి ఆదాయ వనరుగా మారుతుందన్నారు. దాదాపు 2కోట్ల రూపాయలు సీఎస్ఆర్ నిధులు వెచ్చించి బుచ్చి అభివృద్ధిలో భాగస్వాములైన తేజూ డెవలపర్స్ యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. వ్యాపారులకు అసౌకర్యం కల్గకుండా ఈ మార్కెట్ సముదాయాన్ని వీలైనంత త్వరగా నిర్మించ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతి కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్లు ప్రత్యూష, పుట్టా లక్ష్మి కాంతమ్మ, తాళ్ళ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఫౌండర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అయిన రామిరెడ్డి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ శిబిరం నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎన్ఎస్ఎస్ వారి సహాయ సహకారాలతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం శిబిరం నందు 147 మంది రక్తమును దానం చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటివరకు కళాశాలలో 47శిబిరాలు నిర్వహించి 2495 బ్యాగులను రక్తం దానం చేసినట్లు తెలిపారు. శిబిరం నందు ప్రత్యేకత ఏమంటే ప్రస్తుత కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్‌వి రమణారెడ్డి కూడా రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానం కన్నా మిన్న అని, ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, నారాయణ హాస్పిటల్ డాక్టర్ గారైన డాక్టర్ ఏ.యసు వర్ధన్ వారి సిబ్బంది, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ.కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఫిబ్రవరి 21వ తేదీ నుండి మార్చి 5వ తేది వరకు బ్రహ్మోత్సవాలు జరుగునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఫిబ్రవరి 7వ తేది శుక్రవారం ఉదయం గోపూజ, స్తంబ ప్రతిష్ఠ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, దేవస్థాన ఈఓ, పూర్వపు ఈవో తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పఠణ అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు పట్టణ అభ్యసన సామర్థ్యాలతో పాటు విజ్ఞాన శాస్త్రాన్ని పరిసరాలకు అనుసంధానిస్తూ బోధించాలని ఎంఈఓ-1 షేక్ మస్తాన్వలి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దళితవాడ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 3, 4, 5, తరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్య నైపుణ్యాలను గణిత, పరిసరాల విజ్ఞానం విషయాలలో పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయికి తగ్గట్టుగా ఉన్నవని అయితే పరిసరాల విజ్ఞాన విషయంలో చుట్టూ ఉండే పరిసరాలను అనుసంధానిస్తూ బోధన చేయడం వలన విద్యార్థులు త్వరితగతిన అవగాహన చేసుకుంటారని తెలియజేశారు. తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలిస్తూ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్మెంట్ పనులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి గణితం, ఆంగ్ల విషయంలో పాఠశాల అనంతరం విద్యార్థులతో ఒక గంటసేపు డ్రిల్లింగ్ చేయించవలెనని ఉపాధ్యాయులకు తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిసీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు షేక్ షబ్బీర్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : కమిషనర్ సూర్యతేజ


**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని కార్పొరేషన్‌కు చెందిన రిజర్వ్ ఓపెన్ ఖాళీ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఆయా నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ సూర్యతేజ హెచ్చరించారు. స్థానిక 38వ డివిజన్ రమేష్ రెడ్డి నగర్, ఆచారి స్ట్రీట్, సీఏఎం హై స్కూల్ పరిసర ప్రాంతాలలో కమిషనర్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు చెందిన రిజర్వ్ ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలను గుర్తించి మార్కింగ్ చేయమని సిటీ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు అలాగే ప్రైవేటు స్థలాలను వాటి యజమానులే శుభ్రం చేసుకునేలా నోటీసులు జారీ చేసి వార్డ్ సచివాలయ అడ్మిన్, శానిటేషన్, ప్లానింగ్, అమెనిటీస్ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రధాన కాలువలను 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా శుభ్రం చేసి పూడిక తీత పనులను చేపట్టాలన్నారు. స్థానిక డివిజన్ పరిధిలో జరుగుతున్న సిమెంటు రోడ్ల నిర్మాణం పనులను, ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు. ప్రస్తుత రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించి ఉందని, నిర్మించిన రెండు సంవత్సరాలకే ధ్వంసం అయిపోవడంతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సీఏఎం స్కూల్, పాత జైలు, పెట్రోల్ స్టేషన్ తదితర ప్రాంతాలలో పర్యటించిన కమిషనర్ ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెట్రోల్ స్టేషన్ నిర్వాహకులకు సూచించారు. స్థానిక పంటకాలువలో పూడికతీత పనులు చేపట్టి, సమీపంలోని ఖాళీ స్థలాల్లో ఆహ్లాదంగా వుండేందుకు మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సూచించారు. స్థానిక రియాజ్ హోటల్ నిర్వాహకులు వాడేసిన కుండలు, కవర్లను పక్కనే ఉన్న పంట కాలువలో పడేస్తున్నట్లు గుర్తించిన కమిషనర్ హోటల్ నిర్వాహకులకు జరిమానా విధించాలని ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. హోటల్ సిబ్బందితోనే వంటకాలువను శుభ్రం చేయించాలని సూచించారు. ఆస్తి పన్ను బకాయి ఉన్న డీఆర్ ఉత్తమ్ హోటల్ నిర్వాహకులు సాయంత్రం లోగా బకాయి మొత్తాన్ని చెల్లించేలా డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. వైఎంసీఏ గ్రౌండ్ ఎదురుగా ఉన్న పంట కాలువను ఆక్రమిస్తూ నిర్మిస్తున్న నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని కమిషనర్ ఆదేశించారు. అక్రమ నిర్మాణాలను గుర్తించక, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక ప్లానింగ్ సెక్రటరీకి షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షిస్తున్నామని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలో క్రమం తప్పకుండా డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు జరిగేలా స్థానిక సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ పరిధిలో విద్యుత్ వీధి దీపాలు అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాలువల వెంబడి జంగిల్ క్లియరెన్స్ చేయించి మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అనంతరం ఏసీ కూరగాయల మార్కెట్ అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. క్యాంటీన్‌ను గతంలో తనిఖీ చేసినప్పుడు సూచించిన మార్పులను అమలు



చేయకపోవడంపై నోడల్ అధికారిగా ఉన్న ఆరోగ్యశాఖ అధికారికి షోకాజ్ నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. టేక్మేమిట్టలోని పాత హెల్త్ ఆఫీసరు క్వార్టర్స్ శిధిలావస్థలో ఉన్నందున వెంటనే దాన్ని పగులకొట్టించాలని ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈని ఆదేశించారు. స్థానిక వార్డు సచివాలయ రెవెన్యూ కార్యదర్శి, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శి విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఈఈ శేషగిరిరావు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై శిక్షణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం పై గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్నటువంటి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సహాయకులకు ఈనెల 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంపై గండిపాలెం వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివ కల్పన శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలలో ఉండే 6నెలల నుండి 19 సంవత్సరాలు లోపు బాల బాలికలకు ఒక మోతాదు ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలు మధ్యాహ్న భోజన అనంతరం వేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. వారికి కేటాయించిన అంగన్వాడి, పాఠశాలలలు, కళాశాలలో ఈరోజు మాత్రలను పంపిణీ చేయాలన్నారు. విద్యార్థులకు చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి మధ్యాహ్న భోజన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను మ్రింగించవలెను. ఆశా కార్యకర్తలకు



ఏఎన్ఎం లకు రొటీన్ ఇమ్యూనైజేషన్ యాక్షన్ ప్లాన్ పైన మరియు హెడ్ కౌంటు సర్వే పైన శిక్షణ ఇస్తూ ఆశా కార్యకర్తలు ప్రతి గృహమును సందర్శించి గర్భవతులు, 0 టు 2 ఇయర్స్ చిన్నారులు, 2 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారుల వివరాలు వారు తీసుకున్న టీకాలు వివరాలు సర్వే ద్వారా సేకరించాలని తెలియజేశారు. ఎల్‌సీడీసీ సర్వేను ఈనెల 12వ తేదీ వరకు పొలగించినట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, సీహెచ్ఓ శివకుమారి, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్‌జీ నౌషద్ బాబు పర్యవేక్షకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేపలు పెంచుకొని జీవనోపాధి మెరుగుపరచుకోండి

● పంటపాలెం చెరువులో చేప పిల్లల విడుదల కార్యక్రమం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పంటపాలెం చెరువులో శుక్రవారం మత్స్యశాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన గండి, బొచ్చే చేప పిల్లలను ఈ చెరువు భూభాగంలో వదిలిపెట్టారు. మనోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ చేప పిల్లలు వదిలారు. చెరువులో సుమారు 60వేల చేప పిల్లలు విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాహు, కాట్ల చేప పిల్లలను నీటిలో వదిలినట్లు ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ పూజిత తెలియజేశారు. సొసైటీ అధ్యక్షులు మూగ ప్రకాష్, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి జయరామయ్య, డైరెక్టర్లు మూగ బాలస్వామి రామయ్య, నాయకులు రామ్మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి సహకారం అందించారు. అనంతరం ఎఫ్‌డిఓ మాట్లాడారు. చెరువు సొసైటీ సభ్యులు జాగ్రత్తలు పాటిస్తూ చేపలు పెంచుకొని జీవనోపాధి మెరుగుపరచుకోవాలన్నారు. కార్యక్రమంలో నెల్లూరు ఎఫ్‌డిఓ సంజయ్ స్టీఫెన్, మత్స్య సహాయకులు ఏవి స్వాతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్, క్రీడారంగంలో విద్యార్థులు ప్రతిభ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తమ స్కూలుకు చెందిన విద్యార్థులు టాలెంట్ టెస్ట్‌తో పాటు జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటినట్లు ముత్తుకూరు మండల కేంద్రం ఊటుకూరు బ్రహ్మారెడ్డి విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు శుక్రవారం స్కూలు నందు వైస్ చైర్మన్ ఊటుకూరు శైలజ రెడ్డి వివరాలు వెల్లడించారు. మీడియా సమావేశంలో స్కూల్ విద్యార్థులు సాధించిన ప్రతిభను తెలియపరిచారు. ఏపీ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో తమ స్కూలుకు చెందిన డి.హేమంత్ జిల్లా స్థాయిలో 120 మార్కులు గాను 104 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నట్లు ఉప చైర్మన్ పేర్కొన్నారు. వి.నేత్రా అనే విద్యార్థి 120 మార్కులకు గాను 87 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు పొందినట్లు తెలియజేశారు. 123 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా వీబీఆర్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా జాతీయ స్థాయిలో జరిగిన 28వ జూనియర్స్ సెపక్ తక్రా పోటీల్లో ఎస్.కె అఫిషా అనే విద్యార్థి ఛాంపియన్ షిప్ డబల్ ఈవెంట్ నందు బ్రాన్స్ మెడల్ సాధించినట్లు ఉప చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కెఆర్ రమేష్, చైర్మన్ ఊటుకూరు శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ ఊటుకూరు శివకుమార్ రెడ్డి, పీఈటి ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడుగా బండ్ల రాజేంద్రప్రసాద్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దీవెనలతో. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడుగా నియమితులైన బండ్ల రాజేంద్ర ప్రసాద్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవస్థానంలో టెండర్లు జరిగాయి.. వాయిదా పడ్డాయి.!



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు దేవస్థానం వారికి చెందిన పార్కింగ్-టోల్ గేటు, కొబ్బరికాయలు పూజా సామాగ్రి విక్రయించు కొను హక్కు, కొబ్బరిచిప్పలు సేకరణ, తలనీలాలు సేకరణ, బుక్ స్టాల్, కళ్యాణమండపం డేకరెషన్ హైరర్స్, షాప్ నెం. 1, 2, 3 నందు కూల్ డ్రింక్స్, ఫాన్సీ వస్తువులు అమ్ముకోను హక్కు, కర్జురం కలకండ, చక్కర గుండ్లు విక్రయించుకోను హక్కు, చెప్పుల స్టాండు, భక్తులు శ్రీ స్వామి వారికి అమ్మవారికి సమర్పించిన వస్త్రాలు సేకరణ, ఫ్లవర్ స్టాల్ వగైరాలకు తాత్కలిక హక్కులు, సీల్డు టెండర్లు 1-04-2025 నుండి 31-032026 వరకు పొందుటకు గాను శుక్రవారం ఈ-ప్రోక్యుర్మెంట్, బహిరంగవేలం, సీల్డ్ టెండర్లు నర్రవాడ వెంగమాంబ దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఉషా పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆద్వర్యంలో నిర్వహించగా రూ.47,82,000 (నలబై ఏడూ లక్షల ఎనబై రెండు వేలు) ఆదాయం వచ్చిందని, తలనీలాలు సేకరణకు ఎవరు వేలంపాట పాడుటకు ముందుకు రాకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని, అదేవిధంగా ఫలసరుకులు, నిత్యపుష్పం సరఫరా చేయుటకు, కరెంట్ సామాన్లు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు వేశారు. ముతక బియ్యం అమ్మకంకు, మర్యాద వస్త్రములు సరఫరా చేయుటకు, ప్రింటింగ్ పనులు చేయుటకు, స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు ఎవరు వేయకపోవడంతో వాయిదావేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చక సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, పాట దారులు పాల్గొన్నారు.

# కావలిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో అగ్రగణ్యులు గ్రంధి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి ఒక దిశ దశ చూపి అభివృద్ధి పథంలోకి తీసుకురావడంలో మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గ్రంధి యానాది శెట్టి అగ్రగణ్యులని ఎమ్మెల్యేలు కావ్యకృష్ణారెడ్డి, కాకర్ల సురేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీ రోడ్ పిఎస్సార్ సెంటర్‌లో ఎమ్మెల్యే కావ్య తన స్వంత నిధులతో నెలకొల్పనున్న గ్రంధి కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించగా గ్రంధి కుటుంభ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గడపకు 24గంటల పాటు సురక్షిత తాగు నీరు ఇవ్వడానికి శ్రమించిన నాయకునిగా కొనియాడారు. అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పెద్దలను మెప్పించి వీధి వీధి సీసీ రోడ్లు, డ్రైన్ లు నిర్మించి జన్మభూమి పథకంలో కావలి పట్టణాన్ని రాష్టంలోనే ప్రధమ స్థానంలో నిలిపిన గొప్ప వ్యక్తిగా కీర్తించారు. చిన్న, పెద్ద, స్థాయి చూడక ఏ ఒక్కరు వచ్చి పలానా పని అని అడిగిన వెంటనే తనబజాజ్ చేతక్ పైనే వారిని తీసుకెళ్లి పని పూర్తి చేసి పంపే ప్రజా నాయకుడు గ్రంధి అని ప్రస్తుతించారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని తన స్వంత నిధులతో ఏర్పాటు చేస్తుండడం తనకెంతో సంతృప్తినిస్తోందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కావ్య నేతృత్వంలో కావలి కనక పట్టణం కానుందని జోస్యం చెప్పారు. ఇందులో తెదేపా పట్టణాధ్యక్షులు గుత్తి కొండ కిషోర్, గ్రంధి తనయ అలైఖ్య దంపతులు, కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో స్తానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. ఈనెల 9న రామనారాయణరెడ్డితోపాటు మంత్రులు ఫారూక్, సవిత, జనార్ధన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. స్తానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజిలో ప్రారంభించనున్న బీసీ బాలికల గురుకుల పాఠశాల భవనాలను, తరగతి గదులను, ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం టిడ్కో గృహ సముదాయంలో రామాలయ నిర్మాణపనులకు శంఖుస్థాపన చేయనున్న స్థలాన్ని అక్కడి ఏర్పాట్లును మంత్రి పరిశీలించారు. తదుపరి మంత్రులు ప్రారంబించనున్న ఆర్‌అండ్‌బి అతిధిగృహాన్ని, శంఖుస్థాపన చేయనున్న పంచాయతీరాజ్ అతిధిగృహస్థలాన్ని మంత్రి పరిశీలించారు. ఆయా కార్యక్రమాల గురించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈసమావేశంలో స్తానిక ఆర్డీవోభూమిరెడ్డి పావని, పంచా యతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈలు, జిల్లా బీసీ సంక్షేమశాఖ డిడి, మున్సి పల్ కమీషనర్ జి.గంగాప్రసాద్, మున్సి పల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్‌చైర్మెన్ సర్దార్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ కమిటీ చైర్మెన్ వేలూరు కేశవ చౌదరి, ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణు గోపాల్‌రెడ్డి, నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి, జనసేన



నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి సీనియర్‌నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, యోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు గిరి నాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయ భాస్కరరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, షేక్ గౌస్‌బాషా, కొప్పోలు రమాదేవి, గంధళ్ళవేణు, దగ్గుమాటి శవకోటా రెడ్డి, మాదాల శ్రీనివాసులు నాయుడు, పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, జిల్లా తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, జిల్లా తెలుగుదేశం అధికారప్రతినిధి చంద్రా వెంకటసుబ్బానాయుడు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మద్దినేని నారాయణ, జిల్లా తెలుగుమహిళ అధికారప్రతినిధి కొప్పోలు రమణమ్మ, మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు, తెలుగుదేశం నాయకులు మెటుకూరు కృష్ణారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, షేక్ రేష్మా, హయత్‌బాషా, రబ్బాని, కొప్పోలు చిన్నపురెడ్డి, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, షేక్ ఖాజావలి, ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, తహశిల్దారు సుధీర్, పలువురు నాయకులు, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం : ఎంపీడీఓ



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ సబ్సిడీ రుణాలకు దర ఖాస్తు చేసుకోవాలని మండల ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనోపాధి కల్పించు నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వం 42మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేయుటకు దరఖాస్తులకు ఆహ్వానిం చడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈనెల 16వ తేదీ లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 4, రెడ్డి కార్పొరేషన్ ద్వారా 3, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 2, కమ్మ కార్పొరేషన్ ద్వారా 2, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 1 మొత్తం 42మందికి సబ్సిడీతో కూడిన బ్యాంకు రుణాలు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సబ్సిడీ రుణాలకు ధరఖాస్తు చేయువారు వారి దరఖాస్తును ఏపీఓబీఎంఎంఎస్ నందు ఈనెల 16వ తేదీ లోపల ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారుడు కులము సర్టిఫికేట్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్బుక్, సెల్ ఫోన్ నంబర్ తీసుకుని ఆన్‌లైన్ సెంటర్స్ నందు గాని సమీప సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## అమాత్యులను కలవనున్న

# న్యాయవాదుల బృందం

● కర్నూలు హైకోర్టు వివాదం

**నెల్లూరు (లీగల్), మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా న్యాయస్థాన పరిధిని త్వరలో ఏర్పాటు చేయనున్న కర్నూలు జిల్లా హైకోర్టు బెంచిలో ఏర్పాటు చేయడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తూ ఈ సమస్యను రాష్ట్ర మంత్రి వర్గం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఆదివారం నాడు నెల్లూరు జిల్లాకు రానున్న మంత్రుల బృందానికి వినతిపత్రం అందించాలని న్యాయవాదులు సన్నాహాలు చేస్తున్నారు. న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రహదారులు భవనాలు శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు వినతిపత్రం ద్వారా ఈ సమస్యను వారి దృష్టికి తీసుకు వెళ్తామని న్యాయవాదులు పేర్కొన్నారు. అమరావతిలో నెల్లూరు జిల్లా కోర్టు వ్యవహారాలు జరిగితే కక్షి దారులకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవని కర్నూలులో అయితే పేద బడుగు బలహీన వర్గాలు హైకోర్టు న్యాయాన్ని పొందలేరని వారు సూచించారు. జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఉమామహేశ్వర్ రెడ్డి సుందరయ్య యాదవ్ తదితర న్యాయవాదులు రాష్ట్ర మంత్రి వర్గాన్ని కలవనున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు.

## సబ్సిడీ లోన్లకి దరఖాస్తుల గడువు పెంపు




**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని 21గ్రామ పంచాయతీలకి సంబంధించిన అర్హులైన బీసీ, ఈడబ్ల్యూఎస్ కులాల వారు ఫిబ్రవరి 7 వరకు గతంలో ఉన్న తేదీని 12తేదీ వరకు కాపు కార్పొరేషన్‌కి 6వ తేది నుండి 11 వరకు పోడిగించినట్లు, సబ్సిడీ లోన్లు కొరకు ఆన్‌లైన్ పద్ధతిలో అప్లై చేసుకోవాల్సిందిగా, రాపూరు ఎంపిడిఓ భవానీ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ప్రభుత్వం ఫిబ్రవరి 12వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఫిబ్రవరి 12లోపు అప్లై చేసుకోవాలని జిల్లా బీసీ కార్పొరేషన్ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉదయగిరి నియోజకవర్గ శ్రీమంతుడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్



- నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కాకర్ల అడుగులు
- పల్లె ప్రగతి కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రీమంతుడిగా నిలుస్తున్నాడు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాల్లో ప్రతి గ్రామానికి, ప్రతి వీధికి, సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు ఆప్తునిగా సేవలు చేస్తున్నాడు. నియోజకవర్గంలోని జలదంకి మండలాని అభివృద్ధి పదంలో నడిపించే గ్రామంలో మండలంలోని గ్రామంల్లో ఎక్కడ బురద రోడ్లు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ప్రతి వీధికి సిమెంట్ రోడ్డు ధ్యేయంగా చేస్తున్నానని ఎమ్మెల్యే వెల్లడించారు. జలదంకి మండలంలోని 17పంచాయతీలలో 36 పనులకు రూ. 2. 37కోట్లు మంజూరై పనులు సాగుతున్నాయని ఆయన వివరించారు. తాను ఎన్నారైగా ఉండి వెనకబడిన ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకే తను రాజకీయాల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. ఆస్ఫూర్తితోనే జలదంకి మండలంలో వెనకబడిన గ్రామాల్లో గుర్తించి ఆ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు వెచ్చించి పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే నేను కచ్చితంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాను. ప్రజల అభివృద్ధి ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేపట్టి భవిష్యత్తులో కూడా ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. వెనకబడిన ఉదయగిరి నియోజకవర్గ ప్రజల అభ్యున్నతి కోసం నేను ఎల్లవేళలా పనిచేస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కృత నిశ్చయంతో పనిచేస్తానని ఆయన వివరించారు.



ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఆయన ఆలోచనల మేరకు మండల అభివృద్ధి కోసం ఆయన కృషి చేస్తున్నాను స్వయాన నా పంచాయతీలోని గమల్లపాలెం ఎన్నో ఏళ్లగా రోడ్లు లేని పరిస్థితి దానిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి రూ. 35లక్షల సీసీ రోడ్లను మంజూరు చేయడం చాలా అభినందనీయం ఇలాంటి ఎమ్మెల్యేను ఎప్పుడు చూడలేదని అన్నారు.

**పులుగుంట మధుమోహన్ రెడ్డి,**
**టీడీపీ మండల కన్వీనర్**

### మండల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు అభినందనలు



నియోజకవర్గంలోని జలదంకి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని సంకల్పించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్లసురేష్ అభినందనీయుడు ఆయన ప్రతి ఆలోచన పేద ప్రజల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో వీధిలైట్లు, పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి కూడా నిధులు విడుదల చేస్తామనిమని గర్వంగా చెప్పుకునే పరిస్థితి మా పాలలోని కొనసాగిందని తెలిపారు. జలదంకి మండలంలో ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు నేను పని చేస్తానని ఆయన తెలిపారు.

**మునగాల తిరుమల రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు**

# ఆత్మ విశ్వాసంతో వైకల్యాన్ని జయించండి

- దివ్యాంగుల కోసం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 300కు పైగా బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశాం
- 3వేల రూపాయలుగా వున్న దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుదే
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలేం, మేజర్‌న్యూస్ :** దివ్యాంగుల జీవితాలు మెరుగు పరిచేందుకై కేంద్ర ప్రభుత్వ సంస్థ కాంపోజిట్ రీజినల్ సెంటర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం ఎంపీడీఓ కార్యాలయంలో సీఆర్సి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వినికిడి పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. దివ్యాంగులు సమాజంలో గౌరవ ప్రదమైన జీవితం గడిపేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో 3వేల రూపాయలుగా వున్న పెన్షన్ 6వేలకు పెంచారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన జాతీయ మేధో వైకల్యం వ్యక్తుల సాధికారత సంస్థ ఆధ్వర్యంలో వెంకటాచలంలోని సీఆర్సీ సెంటర్‌లో ఇచ్చే నైపుణ్య శిక్షణను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల కోసం వీపీఆర్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిందన్నారు. దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సూచించారు. ఆత్మ విశ్వాసంతో అంగ వైకల్యాన్ని జయించాలని ఆమె దివ్యాంగులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్సి అధికారులతోపాటు బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, ఎంపీడీఓ శ్రీహరి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, బుచ్చి పట్టణ కౌన్సిలర్లు, బుచ్చి పట్టాణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227

### ఆదాలని కలిసిన లక్ష్మీ సునంద



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని జిల్లా వైసీపీ మహిళ అధ్యక్షురాలు లక్ష్మీ సునంద శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలను చర్చించారు. పులి రాజకీయ విషయాలపై చర్చించుకున్నారు.

### ఆదాలతో కాకాణి భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు జిల్లాలో పార్టీ బలోపేతంపై, ఇతర రాజకీయ అంశాలపైన చర్చించారు. అనంతరం పలు రాజకీయ విషయాలపై, జరుగుతున్న పరిణామాలపై ఇరువురు కాసేపు చర్చించుకున్నారు.

### ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రహ్మదేవి గ్రామపంచాయతీ గురవయ్య సాల గ్రామ దేవత మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద అభివృద్ధి పనులకు శుక్రవారం గ్రామస్తులు భూమి పూజ చేశారు. ఈ నేపథ్యంలో ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది. నాయకులు సతీష్ నాయుడు, విష్ణువర్ధన్ రావు, అంకయ్య, దీనయ్య, షేక్ అలిముత్తు తోపాటు మరి కొంతమంది గ్రామస్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామస్తులతోపాటు దాతల సహకారంతో నిర్మాణ పనులు చేస్తామని కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

